# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 306 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 17-12-2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
**& చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





## 21వరకే అసెంబ్లీ!

బీఏసీ నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్
-15 రోజులు నిర్వహించాలంటూ పట్టు

-హైదరాబాద్
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మరో ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. ఈనెల 9న ప్రారంభమై వాయిదా పడిన అసెంబ్లీ సమావేశాలు తిరిగి సోమవారం నుంచి షురూ అయ్యాయి. ఈనెల 21 వరకు కొనసాగనున్నాయి. సోమవారం అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన బిజినెస్ అడ్వయిజరీ

-మిగతా 2 లో



## పరస్పర సహకారంతో ముందడుగు

- ప్రాంతీయ శాంతి, భద్రత, అభివృద్ధికి కొలంబో వేదిక
- శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే
- త్వరలో ఇరు దేశాల మధ్య రక్షణ ఒప్పందం : ప్రధాని మోడీ

16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) న్యూఢిల్లీ:
భారత్ -శ్రీలంకల మధ్య త్వరలో రక్షణ సహకార ఒప్పందం కుదుర్చుకోవాలని నిర్ణయించినట్టు సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు.

-మిగతా 2 లో

## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న

# కాంగ్రెస్

రుణాలపై తప్పులు నివేదిక సమర్పించిన కాంగ్రెస్
రూ.3.89 లక్షల కోట్లు ఉందని ఆర్‌ఐబీ చెబితే రూ.7 లక్షల చూపి తప్పుదోవ
విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, 16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కాంగ్రెస్ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌పై తప్పుడు నివేదికలు వెల్లడించిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని "హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరుతో ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలో నిరూపితమైందని కేటీఆర్ అన్నారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన

-మిగతా 2 లో





## జై శ్రీరామ్ నినాదం నేరమెలా అవుతుంది?

- మసీదు లోపల నినాదాలు చేసిన వారిని గుర్తించారా ?
- ప్రశ్నించిన సుప్రీం కోర్టు

16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) న్యూఢిల్లీ
జై శ్రీరామ్ అన్న నినాదం క్రిమినల్ నేరమెలా అవుతుందని సుప్రీం కోర్టు సోమవారం ప్రశ్నించింది. మసీదు లోపల జై శ్రీరామ్ అని నినాదాలు చేశారని ఆరోపిస్తూ ఇద్దరు వ్యక్తులపై వేసిన కేసును కర్ణాటక హైకోర్టు

-మిగతా 2 లో



## రాష్ట్రాభివృద్ధి బీఆర్ఎస్‌కు పట్టదు

- పెద్దల సభ ఔన్నత్యాన్ని తగ్గించడం సరికాదు
- మండలిలో ఉప ముఖ్యమంత్రి భట్టి
- బీఆర్ఎస్ సభ్యుల నిరసన

హైదరాబాద్
'ఇది పెద్దల సభ. సభ్యులు సభా సంప్రదాయాలను పాటించాలి. గౌరవాన్ని కాపాడాలి. కానీ బీఆర్ఎస్ సభ్యులు సభా మర్యాదను

-మిగతా 2 లో



## గ్రేటర్ గజ గజ

రికార్డు స్థాయిలో పడిపోతున్న రాత్రి ఉష్ణోగ్రతలు

హైదరాబాద్
గ్రేటర్‌లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పడిపోతుండడంతో చలి పులి నగరాన్ని గజ గజ వణికిస్తోంది. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29.3 డిగ్రీలు నమోదవ్వగా, రాజేంద్రనగర్‌లో కనిష్ఠం ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 8.5 డిగ్రీలు, నగరంలో 11.4 డిగ్రీలు,

-మిగతా 2 లో



# బీఆర్ఎస్-కాంగ్రెస్ ఢీ అంటే ఢీ

కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీగా విమర్శలు

- అలా మొదలై..ఇలా వాయిదా..
- ప్రశ్నోత్తరాల తర్వాత పదే పది నిమిషాలు సాగిన అసెంబ్లీ
- సభ లోపలా బయటా గులాబీదళం నిరసనలు
- నేటికి వాయిదా

16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :-హైదరాబాద్
అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ 'ఢీ అంటే ఢీ' అంటూ తలబడ్డాయి. ఇరు పార్టీలు ప్రతిష్టకుపోయాయి. పర్యాటక విధానంపై సర్కారు చర్చను ప్రారంభించగా, లగచర్ల రైతుకు బేడీలపై చర్చకు

-మిగతా 2 లో



## ఫార్ములా వన్ కేసుపై గవర్నర్ గ్రీన్ సిగల్

- సీఎస్ ఆ దస్త్రాన్ని త్వరలోనే ఏసీబీకి పంపిస్తారు
- చట్ట ప్రకారం దర్యాప్తు :మంత్రి పొంగులేటి

హైదరాబాద్
'ఫార్ములా వన్'కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు ప్రభుత్వానికి గవర్నర్ నుంచి అనుమతి లభించిందని రాష్ట్ర మంత్రి

-మిగతా 2 లో



## మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

- 25 వరకు నిర్వహణ
- జనవరి 31, ఫిబ్రవరి 1న ఇంగ్లీష్ ప్రాక్టికల్స్
- ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్
- జనవరి 29న నైతికత, మానవ విలువలు, 30న పర్యావరణ విద్య పరీక్ష
- టైంటేబుల్ విడుదల

16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) : హైదరాబాద్
రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వార్షిక పరీక్షలు మార్చి ఐదు నుంచి ప్రారంభమవుతాయి. ఈ పరీక్షలు అదేనెల 25 వరకు జరుగుతాయి. జనరల్‌తోపాటు ఒకేషనల్ విద్యార్థులకూ ఇదే షెడ్యూల్ వర్తించనుంది. ఇంటర్ ప్రథమ

-మిగతా 2 లో

# రాష్ట్రాభివృద్ధి బీఆర్ఎస్‌కు పట్టదు

(మొదటి తరువాయి)

పాటించడం లేదు. ప్లకార్డులు ప్రదర్శించడం, నినాదాలు చేయడం నిషేధం. అందుకు సంబంధించిన నిబంధనలను స్పీకర్ మధుసూదనాచారి నేతృత్వంలోనే రూపొందిం చారు. ఇప్పుడు ఇలా వ్యవహరించడం సరికాదు. రాష్ట్రాభివృద్ధి బీఆర్ఎస్‌కు పట్టడం లేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం, ఆదాయం పెరగడం, అభివృద్ధి కావడం ఆ పార్టీకి ఇష్టం లేదు. రాష్ట్రం ఏమైనా పోయినా ఫరవాలేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నది.'అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం శాసనమండలిలో 'తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక విధానం'అనే అంశంపై స్వల్పకాలిక చర్చను చేపట్టారు. మధ్యాహ్నం 3.20 గంటలకు సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించారు. కొందరు సభ్యులు తాత మధు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, శంభీపూర్‌రాజు, నవీన్‌రెడ్డి ప్లకార్డులతో చైర్మెన్ పోడియం వద్దకు వెళ్లి నిరసన చేపట్టారు. మిగిలిన సభ్యులు నిలబడి నిరసన వ్యక్తం చేశారు. 'రైతుకు బేడీలు సిగ్గు సిగ్గు, లగచర్ల రైతులపై కేసులు ఎత్తేయాలి, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలి'అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పలుమార్లు సభ్యులను వారి సీట్లలో కూర్చోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశం బీఏసీలో చర్చకు వచ్చిందనీ, మంగళవారం చర్చిద్దామని చెప్పారు. అయినా బీఆర్ఎస్ సభ్యులు వినకుండా నిరసనను కొనసాగించారు. నిరసన మధ్యలోనే భట్టి మాట్లాడారు. బీఆర్ఎస్ సభ్యులు సభా గౌరవాన్ని దెబ్బతీయడం దురదృష్టకరమని అన్నారు. సభ మర్యాదలను పాటించాలనీ, ఔన్నత్యాన్ని కాపాడాలని సూచిం చారు. రాష్ట్రాభివృద్ధి, సంస్కృతి, సంప్రదా యాల గురించి పట్టించుకోవాలని కోరారు. కానీ బీఆర్ఎస్ సభ్యుల తీరు అందుకు విరుద్ధంగా ఉందన్నారు. రాష్ట్రా భివృద్ధి జరగొద్దనీ, ఆదాయం సమకూరొద్దనీ, నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు రావొద్దన్నట్టుగా బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా, రూ.7.50 లక్షల కోట్ల అప్పులు చేసి ఇప్పుడు సభను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. అనంతరం సభను మంగళవారం ఉదయం పది గంటలకు వాయిదా వేస్తున్నట్టు చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.

# కాంగ్రెస్- బీఆర్ఎస్ ఢీ అంటే ఢీ

(మొదటి తరువాయి)

అనుమతించాలని ప్రతిపక్షం పట్టుబట్టింది. బీఆర్ఎస్ నిరసనలు, నినాదాల మధ్య ప్రశ్నోత్తరాల అనంతరం పదే పది నిమిషాలు సభ నడిచింది. మధ్యాహ్నం 2.:30 గంటలకు ప్రారంమైన సభ, 2:40కే వాయిదా పడింది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పర్యాటక రంగంపై స్వల్పకాలిక చర్చకు అనుమతించగా ఆ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత పదేండ్లల్లో పర్యాటక రంగ అభివృద్ధికి సరైన విధానం రూపొందించలేదన్నారు. ఆదాయమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచేలా కొత్త విధానాన్ని అమలుచేయనున్నామని ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం అప్పుల కుప్పను, చిప్పను తెలంగాణ ప్రజల చేతికిచ్చిందని వ్యాఖ్యానించారు. వినోదంతోపాటు ఆదాయాన్ని పెంచే ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. అంతకుముందు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పర్యాటక విధానంపై చర్చించాలని సభకు సూచించారు. సభ్యులు సభ సజావుగా నడవటానికి సహకరించాలని కోరారు. అనంతరం జూపల్లి మరింత వివరణ ఇచ్చే ప్రయత్నం చేయగా ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు అడుగడుగునా అడ్డు తగిలారు. లగచర్లపై చర్చకు పట్టుబడుతూ నినాదాలతో హోరెత్తించారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ జోక్యం చేసుకుంటూ సభా మర్యాదను కాపాడాలని బీఆర్ఎస్ నేతలు కె.తారకరామారావు, టి. హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డిని కోరారు. రూల్‌బుక్ అందరమూ కలిసే తయారుచేసుకున్న సంగతిని గుర్తు చేశారు.

**ప్లకార్డులు తేవడం సరికాదు :స్పీకర్ గడ్డం ప్రసాద్**

సభకు ప్లకార్డులు తేవడం సరికాదనీ, నినాదాలు చేయడాన్ని తప్పుబట్టారు. అందరూ కూర్చోవాలని పదే పదే విజ్ఞప్తి చేశారు. కాగా బీఆర్ఎస్ సభ్యులు సీట్ల దగ్గర ఉండే నిరసన తెలుపుతుండగా, స్పీకర్ మార్షల్స్‌ను పిలిచారు. సభ్యుల దగ్గర ఉన్న ప్లకార్డులు తీసుకోవాలని ఆదేశించారు. మార్షల్స్ ఆ ప్రయత్నం చేస్తుండగానే బీఆర్ఎస్ సభ్యులు మార్షల్స్‌ను నెట్టుకుంటూ స్పీకర్ పోడియం దగ్గరకు చేరుకుని మళ్లీ నిరసనకు పూనుకున్నారు. స్పీకర్ పోడియంకు కుడివైపు హరీశ్‌రావు ప్లకార్డుతో వెళ్లగా, ఎడమవైపు కేటీఆర్ మిగతా సభ్యులతో ఆందోళనకు దిగారు. లగచర్ల రైతుకు బేడీలు వేయడం షేమ్ షేమ్ అన్నారు. రైతులకు కరెంటు షాకులు ఇస్తారా అంటూ ప్రశ్నించారు. ఇదేమీ రాజ్యం ఇదేమీ రాజ్యం..దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇది జరుగుతుండగానే, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 2:40 గంటలకు సభలోకి అడుగుపెట్టారు. సభా పరిణామాలను గమనిస్తూ కూర్చున్నారు. ఒకవైపు నిరసన, మరోవైపు మంత్రి జూపల్లి ప్రసంగం నడుస్తుండగానే మధ్యలో స్పీకర్ జోక్యం చేసుకుని సభను మంగళవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేశారు.

**మీడియా పాయింట్ వద్ద నిరసన**

అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం బీఆర్ఎస్ సభ్యులంతా నినాదాలు చేసుకుంటూ మీడియా పాయింట్ వద్దకు వచ్చారు. అప్పటికే కాంగ్రెస్ సభ్యులు మీడియాతో మాట్లాడుతుండటంతో కొద్దిసేపు ఆగాల్సి వచ్చింది. కేటీఆర్, హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు నినాదాలు చేస్తూ దాదాపు అరగంటపాటు నిరసన తెలిపారు. లాఠీ రాజ్యం, లూటీ రాజ్యం, దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం, రైతులకు బేడీలు.. మంత్రులకు జల్సాలు అంటూ నినాదాలు చేశారు. రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ లగచర్లలో భూములు ఇవ్వకపోతే జైల్లో పెడతారా ? అని ప్రశ్నించారు. ఈ ఘటనపై అసెంబ్లీలో చర్చ పెట్టకుండా రేవంత్‌రెడ్డి పారిపోయారని విమర్శించారు. అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం సభనూ, ప్రజలనూ తప్పుదోవ పట్టిస్తున్నదని ఆరోపించారు. రైతులు ఇబ్బంది పడుతుంటే టూరిజంపై చర్చ అవసరమా ? అని అడిగారు. సీఎం ఢిల్లీ పర్యటనకు వెళు _న్నారు%ౌ%ఎక్కే విమానం, దిగే విమానం తప్ప ఒక్క పైసా తేలేదని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేల ప్రొటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అలాగే సభాహక్కుల కింద నోటీసు ఇచ్చినట్టు చెప్పారు.

# ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

(మొదటి తరువాయి)

అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్బీఐ నివేదికలో స్పష్టం చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్లు అంటూ తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారమిచ్చి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించారని అన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ కార్య విధాన మరియు కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్ఎస్ శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న అంశంలోనూ సభా హక్కుల నోటీసులు ఇచ్చామని తెలిపారు. లగచర్ల వంటి బాధాకరమైన సంఘటన జరిగినప్పుడు, టూరిజంపైన అసెంబ్లీలో చర్చ పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దం పడుతుందని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల అంశంపై శాసనసభలో చర్చించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. అసలైన అప్పులతో రాష్ట్ర ప్రభుత్వం సవరణ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సవరణ ఇవ్వని పక్షంలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కోరారు. గతంలో తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిపై ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను అప్పటి స్పీకర్ మనోహర్ అంగీకరించారని గుర్తుచేశారు. దానిపై అప్పుడు సభలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఉన్న పద్ధతులు, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను విజ్ఞప్తి చేశామని తెలిపారు. గతంలో ఉన్నటువంటి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకుని సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ శాసనసభలో అనుమతి ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు అప్పులపై బయట కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 7 లక్షల కోట్ల అప్పు అంటూ లేని అప్పు గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లు చెబుతున్న అప్పుల లెక్కలు తప్పు కాబట్టి.. ఈ ప్రభుత్వం కడుతున్నామని చెబుతున్న నెలకు 6వేల 500 కోట్ల వడ్డీ లెక్కలు కూడా తప్పే అని స్పష్టం చేశారు. ఏడాదికి కేవలం రూ.22 వేల కోట్ల వడ్డీ మాత్రమే కడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండగా కేవలం టూరిజంపైనే రాష్ట్ర ప్రభుత్వం చర్చకు స్వీకరించడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం బాగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి 100కి పైగా చేసిన పర్యటనలతో ఢిల్లీ టూరిజం బాగా పెరిగిందని విమర్శించారు. మరోవైపు 40 మంది లగచర్ల రైతులను జైలులో పెట్టడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సోషల్ మీడియా కార్యకర్తల నుంచి మొదలుకొని పార్టీ నాయకులను జైల్లో పెడుతున్న జైలు టూరిజం.. బెయిల్ వచ్చిన తర్వాత కూడా నటులను జైలులో ఉంచుతున్న జైలు టూరిజం.. ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతుంటే జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి చేస్తున్న జైలు టూరిజం.. ఈ విధంగా తెలంగాణలో జైలు టూరిజం బాగా నడుస్తుందని అన్నారు. సర్పంచ్‌ల సమస్యలపై కూడా శాసన సభలో చర్చకు లేవనెత్తామని కేటీఆర్ తెలిపారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశామన్నారు.

# పరస్పర సహకారంతో ముందడుగు

(మొదటి తరువాయి)

భూ జల అధ్యయనంపై ఇరు దేశాలు పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ప్రాంతీయ శాంతి, భద్రత, అభివృద్ధికి కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్ ఓ ముఖ్యమైన వేదికగా ఇరుదేశాలు భావిస్తున్నాయని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకెతో కలిసి చేసిన సంయుక్త ప్రకటనలో ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు మన నాగరికతతో ముడిపడి ఉన్నాయని అన్నారు. భారత్‌లో పాలీ భాషకు క్లాసికల్ లాంగ్వేజ్ హోదా ఇచ్చినపుడు, శ్రీలంకలో కూడా వేడుకలు జరుపుకున్నారని అన్నారు. శ్రీలంక అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తన తొలి విదేశీ పర్యటన కోసం భారత్‌ను ఎంచుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. రెండు దేశాలు భవిష్యత్ దృక్పథాన్ని అనుసరించాయని ప్రధాని ప్రకటించారు. ఆర్థిక సహకారంలో భాగంగా పెట్టుబడి ఆధారితవృద్ధి, కనెక్టివిటీకి ప్రాధాన్యతనిచ్చామని అన్నారు. డిజిటల్, భౌతిక మరియు ఇంధన కనెక్టివిటీ తమ భాగస్వామ్యానికి ముఖ్యమైన మూలస్తంభాలుగా ఉంటాయని తాము నిర్ణయించుకున్నామని అన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్న సంగతి తెలిసిందే. సోమవారం ఆయన ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురితో సమావేశమయ్యారు.

# జై శ్రీరామ్ నినాదం నేరమెలా అవుతుంది?

(మొదటి తరువాయి)

కొట్టివేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. 'వారు ఒక మతానికి సంబంధించిన పదాలను లేదా పేర్లను గట్టిగా అరిచారు. అది నేరమెలా అవుతుంది?' అని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన బెంచ్ ప్రశ్నించింది. ఫిర్యాదీదారుడు హైదర్ అలీ వేసిన పిటిషన్‌పై బెంచ్ విచారణ జరిపింది. ఈ నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తు పట్టారని ఫిర్యాదీదారుని కోర్టు ప్రశ్నించింది. వారందరూ సిసిటివి నిఘాలో వున్నారని మీరు చెబుతున్నారు. లోపలకు వచ్చిన ఆ వ్యక్తులను ఎవరు గుర్తు పట్టారని ప్రశ్నించింది. ఈ కేసులో ఇద్దరు వ్యక్తులపై చేపట్టిన క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను కొట్టివేస్తూ సెప్టెంబరు 13న హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. వాటిని సవాలు చేస్తూ హైదర్ అలీ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో దర్యాప్తు ఇంకా పూర్తి కాకుండానే హైకోర్టు కేసు కొట్టివేసిందని అలీ తరపున సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ తెలిపారు. ఫిర్యాదును ప్రస్తావిస్తూ కామత్, ఎఫ్ఐఆర్ అనేది నేరాల ఎన్‌సైక్లోపీడియా కాదని వ్యాఖ్యానించారు. మసీదులోకి ప్రవేశించిన వ్యక్తులను ఎలా గుర్తు పట్టారని బెంచ్ ప్రశ్నించగా రాష్ట్ర పోలీసులు దాన్ని వివరిస్తారని కామత్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా పిటిషన్ కాపీని అందచేయాలని బెంచ్ పిటిషనర్‌ను కోరింది. జనవరికి ఈ విషయాన్ని వాయిదా వేసింది. ఎవరైనా జై శ్రీరామ్ అని కేకలు వేస్తే అది ఏ వర్గానికి చెందినవారి మత భావాలనైనా ఎలా ప్రేరేపిస్తుందో అర్థం కావడం లేదని హైకోర్టు తన ఉత్తర్వుల్లో వ్యాఖ్యలు చేసింది. ఈ సంఘటన వల్ల ప్రజల్లో అపోహలు గానీ, ఘర్షణలు గానీ తలెత్తలేదని పేర్కొంది. ఫిర్యాదు చేసిన వ్యక్తికి కూడా ఆ కేకలు వేసింది ఎవరో తెలియలేదని పేర్కొంది.

# గ్రేటర్ గజ గజ

(మొదటి తరువాయి)

హకీంపేటలో 11.6 డిగ్రీలు, దుండిగల్‌లో 11.9 డిగ్రీలు, గాలిలో తేమ 33 శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే తక్కువకు పడిపోతుండడంతో రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ఫార్ములా వన్ కేసుపై గవర్నర్ గ్రీన్ సిగల్

(మొదటి తరువాయి)

పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆ మేరకు గవర్నర్ జారీ చేసిన దస్త్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అతి త్వరలోనే, ఇంకా చెప్పాలంటే మంగళవారమే ఏసీబీకి పంపిస్తారని ఆయన వివరించారు. ఈ కేసుకు సంబంధించి చట్ట ప్రకారమే ఏసీబీ తన దర్యాప్తును కొనసాగిస్తుందని వ్యాఖ్యానించారు. సోమవారం అసెంబ్లీ వాయిదా అనంతరం పొంగులేటి మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఫార్ములా వన్ కేసుకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించామని అన్నారు. కేటీఆర్ అరెస్టు గురించి తానేమీ చెప్పలేననీ, ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. అరెస్టులకు సంబంధించి తాను పేల్చిన బాంబు తుస్సుమందంటూ బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారనీ, అలాంటప్పుడు వారు ఢిల్లీ చుట్టూ ఎందుకు చక్కర్లు కొట్టారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో మాట్లాడేందుకు ఏమీ లేనందువల్లే ఆ పార్టీ ఎమ్మెల్యేలు గుండాల్లా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి తరువాయి)

సంవత్సరం పరీక్షలు మార్చి ఐదు నుంచి 24 వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి ఆరు నుంచి 25 వరకు జరుగుతాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య సోమవారం పరీక్షల షెడ్యూల్ (టైంటేబుల్)ను విడుదల చేశారు. మార్చి ఐదు నుంచి 25 వరకు జరిగే పరీక్షలను ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. వచ్చేఏడాది ఫిబ్రవరి మూడు నుంచి 22 వరకు ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలుంటాయని వివరించారు. ప్రతి రోజూ రెండువిడతల్లో ఈ పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి విడత, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రెండో విడత ప్రాక్టికల్ పరీక్షలుంటాయని తెలిపారు. గత విద్యాసంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలను ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. వారు ప్రస్తుత విద్యాసంవత్సరంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. జనవరి 31న ఇంటర్ ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి ఒకటిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. జనవరి 29న ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నైతికత, మానవ విలువలు రాతపరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. అదేనెల 30న ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పర్యావరణ విద్య పరీక్షను నిర్వహిస్తామని వివరించారు.

# 21వరకే అసెంబ్లీ!

(మొదటి తరువాయి)

కమిటీ (బీఏసీ) సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం నేత అక్బరుద్దీన్, సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు తదితరులు హాజరయ్యారు. 15 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలంటూ బీఆర్ఎస్, బీజేపీ పట్టుబట్టాయి. ప్రభుత్వం మాత్రం శుక్రవారం వరకే సమావేశాలు జరుగుతాయని చెప్పినట్టు తెలిసింది. దీంతో బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశాయి. సభా పని దినాలు, సబ్జెక్ట్‌పై క్లారిటీ ఇవ్వనందుకు వాకౌట్ చేసినట్టు బీఆర్ఎస్ ప్రకటించింది. టీ షర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీషర్ట్ వేసుకుని వెళ్లడం లేదా అని సమావేశంలో హరీశ్‌రావు ప్రశ్నించారు. బీఏసీ సమావేశంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. గంటసేపు సమావేశం జరిగినా సభ పనిదినాలపై స్పష్టత ఇవ్వడం లేదని అన్నారు. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేసినట్టు తెలిపారు.

# సమస్త జీవకోటికి మేలు జరగాలి

-మాజీ ఎమ్మెల్యే చౌవులపల్లి ప్రతాప్ రెడ్డి



**నందిగామ,16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

లోక కళ్యాణం కోసం అవతరించిన హరిహర పుత్రుడు అయ్యప్ప దీవెనలతో సమస్త జీవకోటికి మేలు జరగాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌవులపల్లి ప్రతాప్ రెడ్డి అయ్యప్పని వేడుకున్నారు. సోమవారం నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ ఎంపీటీసీ -2 కొమ్ము కృష్ణ కుమారుడు కొమ్ము గణేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మాల ధారణ చేసిన అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికి దైవభక్తితో పాటు దేశభక్తి, ఆధ్యాత్మిక చింతన ఉండాలన్నారు. భక్తి మార్గం ద్వార సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సకల సౌభాగ్యాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, గురుస్వాములు దేపల్లె కుమార్ గౌడ్, దేపల్లె అశోక్ గౌడ్ , తుమ్మల నరసింహులు యాదవ్ , నాయకులు చించేటి కృష్ణ, అనిల్ , కొమ్ము పద్మ, సాయి తదితరులు ఉన్నారు..

# అంగరంగా వైభవంగా కంబాలపల్లి మహా లక్ష్మమ్మ జాతర ఉత్సవాలు



**చందంపేట, డిసెంబరు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

చందంపేట మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామంలో మహా లక్ష్మమ్మ వారి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మహా లక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకొని, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఆ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అనంతరం పలువురు నేతలు ఏర్పాటు చేసిన ప్రభ స్టేజ్ మీద గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, "కష్టకాలంలో నా వెంట ఉన్న ప్రతి కార్యకర్తకు, నాయకులకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇస్తున్నాను," అని అన్నారు. "కంబాలపల్లి గ్రామస్తులు రాత్రి వేళ దూర ప్రాంతాలకు వెళ్లకుండా మీ దగ్గరనే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయించాను," అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మిత్రపక్షాల నాయకులు, యువజన విభాగ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చొక్కానపల్లిలో ప్రభుత్వ నక్ష బాట ఆక్రమణకు వ్యతిరేకంగా ప్రజల పోరాటం



**వెల్దండ, డిసెంబరు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వెల్దండ మండల పరిధిలోని చొక్కానపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 58లో ఉన్న ప్రభుత్వ నక్ష బాటను కుడుముల లింగారెడ్డి ఆక్రమించుకున్నాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గత 6 నెలలుగా ఈ సమస్యతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు వెల్దండ ఎమ్మార్వోకు వివరించడం జరిగిందని తెలిపారు. ఎమ్మార్వో సర్వేయర్‌ని పిలిపించి, నక్ష బాటకు హద్దులు గుర్తించారని అన్నారు. లింగారెడ్డి అక్రమంగా నక్ష బాటను దున్ని ఆక్రమించుకోవడం వల్ల గ్రామ ప్రజలు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు బిజెపి కార్యకర్తల సమక్షంలో కల్వకుర్తి బిజెపి కాంసెన్సీ ఇంచార్జ్ యెన్నం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, వెల్దండ సిఐ మరియు మండల ఎమ్మార్వో కార్తీక్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు.

# నేత్రదానం చేయండి - మరో ఇద్దరికి దృష్టి భాగ్యం కల్పించండి

-లయన్స్ క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి



**ఆమనగల్లు,16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లా ఆందత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కళావతి బాయి అదేశానుసారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు,రామ్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి గారు ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే ఉచిత కంటి ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి చూపు మందగించిన వారికి మరియు వృద్ధులకు ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వారికి సేవానందించి వారికి కొండంత అండగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఉంటుందని ఆయన అన్నారు. నియోజకవర్గస్థాయిలో కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఒకరి నేత్రదానం ఇద్దరికి చూపు కల్పిస్తుందని తెలిపారు.కంటి వైద్యులు యం చంద్రశేఖర్ 45 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 15 మందికి శస్త్రచికిత్సల నిమిత్తం రామ్ రెడ్డి కంటి ఆసుపత్రికి పంపించినట్లు క్లబ్ పి ఆర్ ఒ పాష తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పరిక్షిత్ నరేంద్ర, క్లబ్ కార్యదర్శి దోనాదుల మహేష్, జిల్లా చైర్మన్ జూలూరి రమేష్, జిల్లా చైర్మన్ లయన్ యం చంద్రశేఖర్ హెచ్ఈఓ తిరుపతి రెడ్డి, గోపాల్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

-సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



**హైదరాబాద్,16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లం శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా వేముల పుష్పాలత, సంయుక్త కార్యదర్శిగా దీపక్ కులకర్ణి, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధిగా రాసునూరి లక్ష్మణ్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్‌టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులుగా ఎన్నికైన రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లం శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలుగా వేముల పుష్పలత, సంయుక్త కార్యదర్శిగా దీపక్ కులకర్ణి, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధిగా రాసునూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబంధించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పగండ్లలో బూత్ కమిటీలో నియామకం



**వెల్దండ డిసెంబర్. 16ట నీలగిరి ఎక్స్ప్రెస్.**

వెల్దండ.మండల కేంద్రంలో కుప్పగండ్ల గ్రామంలో ఈరోజు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బూత్ కమిటీలు నియమించడం జరిగింది 117 ట సురేష్ రెడ్డిఊ118ట నాగరాజ్ గౌడ్ఊ119ట రాళ్లవత్ రాజు ] 120 A ట ఇస్లావత్ వెంకట్ రాములుఊ బూత్ కమిటీ. అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది .వెల్దండ మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి ఆధ్వర్యంలో బూత్ కమిటీలు నియమించడం జరిగింది అదేవిధంగా 117 బూత్ కమిటీ అధ్యక్షుడిగా సురేష్ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేసిన వెల్దండ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి మాట్లాడుతూ.రాబోయే సర్పంచ్ ఎలక్షన్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని ప్రతి కార్యకర్త నిబద్ధతతో మోడీ ఆశాలకు అనుగుణంగా పంచాయతీ ఎన్నికల్లో పని చేయాలని దిశా నిర్దేశము చేయడం జరిగింది వెల్దండ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన సురేష్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి మోహన్ రెడ్డి మట్ట పరమేష్ రాజేందర్ రెడ్డి సుబ్బయ్య గౌడు రమేష్ రాజు తదితరులు పాల్గొనడం జరిగింది

# అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



**నిజామాబాద్, డిసెంబరు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ మరియు జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. వికలాంగుల సమర్పణ: జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత మాట్లాడుతూ, "వికలాంగులు తమకు కేటాయించిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారు," అని, వారి పని చోట ర్యాంపులు మరియు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలు: జిల్లా సంక్షేమ శాఖ అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ, "వికలాంగులకు సంక్షేమ శాఖ తరపున అమలు అవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి," అని కోరారు. వసతుల కల్పన: జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు నర్సింహాచారి మాట్లాడుతూ, "అన్ని కార్యాలయాలలో వికలాంగులకు వసతులు కల్పించాలని, సర్టిఫికేట్‌ల జారీలో జాప్యం జరగకుండా చూడాలి," అని పిడి డీఆర్డీఏను కోరారు.

# కాంగ్రెస్ పాలనలో ఏడాది కాలం ముగిసినా ఆర్థిక సమస్యల పరిష్కారంలో అలసత్వమేల?

**– టీపీటీఎఫ్ హైదరాబాద్ జిల్లా మెమోరాండం.**



**హైదరాబాద్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజా పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా టీచర్లకు, విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ, విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన చాలా హామీలు నేటికీ నెరవేర్చకపోవడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి గారి ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి టీపీటీఎఫ్ హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు.

ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, ఇకనుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలని, ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు.జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలని, పెండింగులో ఉన్న డి. ఏ. లను విడుదల చేయాలని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పి.ఆర్.సి. అమలు చేస్తామన్న, సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని, విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పీ.వేంకటేశ్వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, రాష్ట్ర కౌన్సిలర్ ఏ.రమణారావు, ఉపాధ్యక్షులు జి.గీత, బాలాజీ మరియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలంగా టీచర్లు ఎదురుచూసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినందుకు, DSC -24 ద్వారా నూతన ఉపాధ్యాయులను భర్తీ చేసినందుకు, పారిశుద్ధ్య సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అయితే వీటితో పాటు ఎన్నికల సమయంలో ప్రభుత్వం విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఇంకా కొన్ని ముఖ్యమైన హామీలను ఏడాది పాలన సందర్భంగా గుర్తు చేస్తున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ కు దీటుగా తీర్చి దిద్దుతామని అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ప్రారంభించి కొన్ని పనులు పూర్తి చేశారు. వాటితో పాటు అవసరమైన చోట తరగతి గదులు, అదనపు గదులు నిర్మించాల్సిందిగా కోరుతున్నామని, అలాగే ప్రజల్లో ప్రైవేట్ పాఠశాలల పట్ల ఉన్న ఆకర్షణను తగ్గించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ పరంగా నిర్మాణాత్మక కృషి కొనసాగించాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను తక్షణమే చెల్లించాలి. ఇకమీద పెండింగులో ఉంచకుండా ఎప్పటివప్పుడే చెల్లించాలి. ఉద్యోగ విరమణ చేసిన వారికి అన్ని రకాల చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలి. CPS ను రద్దు చేసి OPS ను అమలు చేయాలి పెండింగులో ఉన్న అన్ని D.A .లను ప్రకటించాలి. G.O .317 ద్వారా స్థానికత కోల్పోయిన అందరినీ బేషరతుగా స్థానిక జిల్లాలకు పంపాలి. మ్యూచువల్ బదిలీ పొందిన వారికి సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలి. ఆరు నెలల్లోగా అమలు వాగ్దానం మేరకు వెంటనే అమలుకు చర్యలు చేపట్టాలి. ఇచ్చిన హామీ మేరకు విద్యారంగానికి బడ్జెట్లో 15% నిధులు కేటాయించాలి. అన్ని యజమాన్యాల్లో హెల్త్ కార్డులు మంజూరు చేసి, అన్ని రకాల వ్యాధులకు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందించాలి. సర్వీసు నిబంధనల సమస్యను పరిష్కరించి, డీఈవో,డెప్యూటీ డీఈవో, బి.ఎడ్.లెక్చరర్, జేఎల్ వంటి పదోన్నతులు కల్పించాలనీ వారు ఓ పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు.

# వెల్దండలో పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యార్థి నాయకుడు సంతోష్ అరెస్టు



**వెల్దండ, డిసెంబరు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లిలో ఈరోజు ఉదయం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా ముందస్తు చర్యల భాగంగా పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యార్థి నాయకుడు సంతోష్‌ను ఇంటి దగ్గర అరెస్టు చేసి వెల్దండ మండల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంతోష్ మాట్లాడుతూ, “విద్యార్థి సంఘం ఎలాంటి పిలుపు ఇవ్వకున్నా, ఉదయం ఇంటి దగ్గర ఉన్న నన్ను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు,” అని తెలిపారు. విద్యార్థి సమస్యలు: స్కాలర్‌షిప్ ఫీజ్ రెంట్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అట్టడుగు నిరుపేద విద్యార్థుల కోసం ఎంతవరకైనా ప్రభుత్వంపై పోరాటం చేస్తామని సంతోష్ హెచ్చరించారు. “విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో అసెంబ్లీని ముట్టడిస్తాం,” అని ఆయన అన్నారు.

# ఈనెల 22న విద్యార్థులకు రామన్ ఐఐటీ టాలెంట్ టెస్ట్

**-గెలుపొందిన విద్యార్థులకు రూ.55 వేల క్యాష్ అవార్డు**

**-సొసైటీ డైరెక్టర్ డి.రాములు యాదవ్**

**వనపర్తి,16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):** 2024-25 విద్యా సంవత్సరం 6, 7, 8, 9, 10వ తరగతుల్లో చదువుతున్న ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయిలో 'శ్రీ రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ వనపర్తి' ఆధ్వర్యంలో రామన్ ఐఐటి టాలెంట్ టెస్ట్ ను రామానుజన్ జయంతి సందర్భంగా ఈ నెల 22న నిర్వహిస్తున్నట్లు సొసైటీ డైరెక్టర్ డి. రాములు యాదవ్ చెప్పారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించడానికి గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొని క్యాష్ అవార్డులను గెలుపొందాలని కోరారు. పరీక్ష ఎంట్రీ ఫీజు రూ.200 ఉంటుందని, పరీక్ష ఈ నెల 22న ఆదివారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష ఫలితాలు ఈనెల28న ప్రకటించడం జరుగుతుందని తెలిపారు ప్రశ్నాపత్రంలో గణితం 15 ప్రశ్నలు, భౌతిక శాస్త్రం 15 ప్రశ్నలు, రసాయన శాస్త్రం 15 ప్రశ్నల చొప్పున మొత్తం 45 ప్రశ్నలు ఉంటాయని, సమయం 90 నిమిషాలు ఉంటుందని తెలిపారు. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కుల చొప్పున మొత్తం 180 మార్కులు ఉంటాయని, ఈ పరీక్ష విధానంలో మైనస్ మార్కులు ఉంటాయని, తప్పుగా వ్రాసిన ప్రశ్నకు ఒక మార్కు చొప్పున ఎన్ని తప్పుగా రాస్తారో అన్ని మార్కులు తగ్గించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష ఓఎంఆర్ సీట్ విధానంలో నిర్వహించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి తప్పిన సరిగ్గా పరీక్షకు సంబంధించిన ప్యాడ్, బ్లూ, బ్లాక్ పెన్నులు మాత్రమే ఉపయోగించాలని, ప్రతి విద్యార్థి యొక్క మార్కుల జాబితాను వారి యొక్క మొబైల్ ఫోనుకు ఎస్ఎంఎస్ వంపడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు క్యాష్ అవార్డు వనపర్తి జిల్లా కేంద్రంలో ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులను ఉదయం 11 గంటలకు పరీక్షా హాల్లోకి అనుమతించడం జరుగుతుం దని వివరించారు. ఎంట్రీ ఫీజు ఈనెల 21వరకు చెల్లించాలని, వీలు కానీ పక్షంలో పరీక్షా సమయానికి రెండు గంటల ముందు రుసుము చెల్లించి పరీక్ష కేంద్రాల దగ్గర హాల్ టికెట్ పొందాలని వివరించారు. ఈ పరీక్ష కేంద్రాలు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు, భూత్పూరు, ఆత్మకూరు, గద్వాల, నాగర్ కర్నూల్ తో పాటు మొత్తం 13 కేంద్రాల్లో ఈ టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు రూ.55 వేల క్యాష్ అవార్డు ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 8639960 430, 9347425998, 9849047931, 9666575 975 సెల్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

# ఆర్ఎస్ఎస్ ఖండ భోద్ధిక్ ప్రముఖ్ వినోద్‌కు ఆచారి పరామర్శ



**తలకొండపల్లి, డిసెంబరు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తలకొండపల్లి రాంపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎస్ఎస్ ఖండ భోద్ధిక్ ప్రముఖ్ కాకి వినోద్ తీవ్ర అనారోగ్యంతో యెన్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వినోద్‌ను పరామర్శించిన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, ఆర్ఎస్ఎస్ విభాగ్ శారీరక్ ప్రముఖ్ భోగరాజు రాము, బిజెపి నాయకులు మొగిలి దుర్గాప్రసాద్ తదితరులు ఆసుపత్రికి వచ్చి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# పట్నం నరేందర్ రెడ్డిని పరమాసించిన మాజీ మంత్రి



**వనపర్తి,16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** లగచర్ల కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు బనాయించడంతో చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తో పాటుగా దేవరకద్ర, నారాయణపేట మాజీ ఎమ్మెల్యేలు ఆలవెంకటేశ్వరరెడ్డి, రాజేందర్ రెడ్డి ఉన్నారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో డా” బాలకృష్ణయ్యకు ఘనమైన నివాళులు




**వనపర్తి,16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** వనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,స్వాతంత్ర సమరయోధులు, ప్రజా డాక్టర్ కీర్తిశేషులు డాక్టర్ బాలకృష్ణయ్య వర్ధంతి సందర్భంగా ఈ రోజు టిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటు చేసిన డాక్టర్ బాలకృష్ణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది, ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ బాలకృష్ణయ్య ఎమ్మెల్యేగా, ప్రజా డాక్టర్ గా ప్రజలకు ఎంతో గానో సేవలు చేశారన్నారు, ఆయన సేవలను నేటికీ మరువలేక పోతున్నామని చిట్యాల బి ఎల్ వి డి నుండి వనపర్తి పట్టణానికి తాగునీటి సౌకర్యం కల్పించారని , చేసిన అభివృద్ధి పథకాలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో పలుస రమేష్ గౌడ్ తో పాటు టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు బండారు కృష్ణయ్య, పెండం నాగన్న యాదవ్, స్టార్ రహీం, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు మాదరావుపల్లి నీల స్వామి, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ డి దానియేలు, టిఆర్ఎస్ పార్టీ నాలుగో వార్డు ఇన్చార్జి మాధవ పల్లి బాలరాజు, తోట శ్రీను తదితరులు పాల్గొని కీర్తిశేషులు డాక్టర్ బాలకృష్ణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.

# తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కెటాయించాలి..

**– సహకార సంఘం డైరెక్టర్ మక్కవల్లి స్వరూప శ్రీనివాస్**



**యాచారం డిసెంబర్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కెటాయించి ఆదుకోవాలని మేడివల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కప ల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో అమే విలేకరుతో మాట్లాడుతూ... ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహించారు. ఇందిరమ్మ కమిటి లను కూడా గ్రామాల్లో వేశారు నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని అమె కోరారు. ఒకే ఇంట్లో ముగ్గురు, నల్గురు అన్నదమ్ములున్నారు. పెండ్లిలు అయి కావురం చేస్తున్నారు. ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తు న్నారు. అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కెటాయించాలని అన్నారు. ఇంటి స్థలం సైతం కెటాయించి ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను అదుకున్న వారవుతారని అన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అధికారులు, రాజకీయ ఒత్తిడులకు గురి కాకుండా నిజమైన అబ్దిదారులకు న్యాయం చేయాలని స్వరూప శ్రీనివాస్ కోరారు.

# పోలింగ్ బూత్ నంబర్ 180 న్యూ తులసి రామ్ నగర్ లంక అధ్యక్షులుగా జి.నరేష్ గౌడ్



**హైదరాబాద్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** భారతీయ జనతా పార్టీ సంస్థాగత సంఘటన పరవ్ 2024 లో భాగంగా అంబర్పేట అసెంబ్లీ నియోజకవర్గం, గోల్నాక డివిజన్ లోని పోలింగ్ బూత్ నంబర్ 180 (న్యూ తులసి రామ్ నగర్ లంక) అధ్యక్షులుగా జి.నరేష్ గౌడ్ ను డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏడెల్లి అజయ్ కుమార్ నియమించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు మూల రవీందర్ గౌడ్, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు కేసరి నర్సింగరావు యాదవ్, పోలింగ్ బూత్ కో-ఆర్డినేటర్ శ్రీరామ్ మరియు నూతనంగా నియమించబడిన పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## గోల్నాక డివిజన్ పోలింగ్ బూత్ నంబర్ 196 (నింబోలి అడ్డ) అధ్యక్షులుగా ఏ.సురేందర్ .



**హైదరాబాద్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతీయ జనతా పార్టీ సంస్థాగత సంఘటన పరవ్ 2024 లో భాగంగా అంబర్పేట అసెంబ్లీ నియోజకవర్గం, గోల్నాక డివిజన్ లోని పోలింగ్ బూత్ నంబర్ 196 (నింబోలి అడ్డ) అధ్యక్షులుగా ఏ.సురేందరను డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏడెల్లి అజయ్ కుమార్ నియమించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు మూల రవీందర్ గౌడ్, పోలింగ్ బూత్ కో-ఆర్డినేటర్ కేసరి నర్సింగరావు యాదవ్, కృష్ణ నూతనంగా నియమించబడిన పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్యే గంగులతో కలిసి కాబోయే వధూవరులకు ఆశీస్సులు.



**ఉప్పల్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితర ప్రముఖులతో కలిసి కాబోయే వధూవరులు అలేఖ్యారెడ్డి-శివ దినేష్ రెడ్డిలకు తమ ఆశీస్సులు అందజేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కూతురు అలేఖ్యారెడ్డి - శివదినేష్ రెడ్డిల నిశ్చితార్థం ఆదివారం రాత్రి రంగారెడ్డి జిల్లా జన్వాడలోని నియో కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది.ఈ వేడుకకు ఎంపీ రవిచంద్ర తన బావ, ఎమ్మెల్యే కమలాకర్ తదితరులతో కలిసి కాబోయే వధూవరులను ఆశీర్వదించి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సేవే లక్ష్యంగా ఉప్పల చారిటబుల్ ట్రస్టు, జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్

-మజీ జడ్పీటిసిలు ఉప్పల వెంకటేష్, జర్పుల దశరథ్ నాయక్





**కడ్తాల్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామంలో సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం. డాక్టర్ ఉప్పల అఖిల్ బృందం, కామినేని హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిట బుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా విద్య, వైద్యంతో పా టు నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్టు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వారు తెలిపారు. ట్రస్టు ఆధ్వ ర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని వివరించారు. ఈ సందర్భంగా వివిధ రకాల జబ్బులతో బాధపడు తున్న 255, మందికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జోగు విరయ్య, కృష్ణయ్య, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్,కంబాల రమేష్,ప్రేమ్ కుమార్,శ్రీను,కొప్పు కృష్ణ, పాండు, వగ్గు మహేష్, కృష్ణ, కిరణ్, ఉప్పల వెంకటేష్, అన్న మిత్రమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పెండింగ్ బిల్లుల పాపం గత బీఆర్ఎస్ సర్కార్ దే

-డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి



**కడ్తాల్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రంలో సర్పంచ్ల పెండింగ్ బిల్లుల పాపం గత బీఆర్ఎస్ సర్కార్ దేనని డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల గురించి పట్టించుకోని అప్పటి ఆర్థిక మంత్రి హరీశ్ రావు,ఇప్పుడు అసెంబ్లీలో సర్పంచ్ ల పెండింగ్ బిల్లులపై మొసలి కన్నీరు కార్చడం, వాకౌట్ చేయడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. సోమవారం కడ్తల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల పాపం ముమ్మాటికి బీఆర్ఎస్ దే నని, బీఆర్ఎస్ పాలనలో సర్పంచ్లు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా, పెండింగ్ లో పెట్టి, సర్పంచ్ ల ఆత్మహత్యలకు కారణమైంది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను కూడ దారి మళ్లించి, సర్పంచ్లను ఇబ్బందులకు గురిచేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ల సమస్యలు పట్టని బీఆర్ఎస్ నేతలు, అధికారం కోల్పోయాక మొసలి కన్నీరు కార్చడం, దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం, అవాకులు చేవాకులు పేలడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సర్పంచ్ల పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ అద్దాల రాములుగౌడ్, నాయకులు రాములు ఉన్నారు.

## సర్పంచుల తరపున అసెంబ్లీలో గలమెత్తిన హరీష్ రావుకు కృతజ్ఞతలు

**కడ్తాల్,డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అసెంబ్లీ సాక్షిగా సర్పంచుల సమస్యలపై సోమవారం గలమెత్తిన మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు హరీష్ రావుకు రాష్ట్ర సర్పంచుల సంఘం తరపున అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కరోనా క్లిష్ట సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయక ఎంతో కష్టపడి, గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు చేసి దేశవ్యాప్తంగా తెలంగాణ పల్లెలకు గుర్తింపు తీసుకొచ్చిన సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించక,రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులను నానా ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వాన్ని అసెంబ్లీ సాక్షిగా నిలదీసి సర్పంచులకు అండగా నిలబడిన ప్రతిపక్షానికి



మరియు నాయకులకు కృతజ్ఞతలు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పెండింగులో ఉన్న గ్రామ పంచాయతీల బకాయిలను వెంటనే విడుదల చేయాలి లేని పక్షంలో రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్న సర్పంచుల కుటుంబాలను ఈ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. సర్పంచుల నిరసన కార్యక్రమాలకు ప్రభుత్వం భయపడి సర్పంచులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించడం హేయమైన చర్య, వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## పుష్ప2 సినిమాపై యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంచలన వ్యాఖ్యలు..!

-ఓ స్మగ్లర్లు ను సినిమా హీరోగా చూపిస్తే సమాజం పై పిల్లల మెదడుపై ఎలాంటి ప్రభావం పడుతుంది..!
-ఇటువంటి సినిమాలు చూసే టీచర్ కుర్చీ కింద బాంబు పెట్టిన విద్యార్థి.!
-అనే వార్తలు వింటున్నాం..!
-ఇలాంటి సినిమాల కా పాలకులు అవార్డులు ఇవ్వడం ఎటువైపు పాలకుల ఆలోచన ఉందో..
-క్రమశిక్షణతో నైతిక విలువలతో పెరగాల్సిన పిల్లలు స్మగ్లర్ సినిమాల వైపు వెళ్లాలా..!




**షాద్ నగర్,16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పుష్ప2 సినిమాపై టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి సంచలన వ్యాఖ్యలు చేశారు ఓ ఎర్రచందనం స్మగ్లర్ ను సినిమాలో హీరోగా చూపిస్తే సమాజంపై ఎలాంటి ప్రభావం పడుతుందనీ పిల్లల మెదడు ఎటువైపు వెళుతుందోనని ఆలోచిస్తున్నారా అంటూ సమాజంపై ఎలాంటి ప్రభావం పడుతుందో పాలకులకు కనిపించడం లేదా ఇలాంటి సినిమాల కా పాలకులు అవార్డులు ఇవ్వడం అని క్రమశిక్షణతో నైతిక విలువలతో పెరగాల్సిన పిల్లలకు సినిమా హీరోలు ఏమ్ మెసేజ్ ఇస్తున్నారో వారి కైనా అర్థమవుతుందా అన్నారు ఇలాంటి సినిమాలు చూసి విద్యార్థులు పక్కదారి పడుతున్నారని ఇలాంటి సినిమాల ప్రభావం వల్లనే టీచర్ కుర్చీ కింద బాంబు పెట్టిన విద్యార్థి టీచర్ పై విద్యార్థి దాడి ఇలాంటి వార్తలు వినిపిస్తున్నాయన్నారు ప్రేక్షకులకు సమాజానికి ప్రజలకు ఉపయోగపడే సినిమాలు తీయాలన్నారు. పేదరికం నిరుద్యోగం విద్యావ్యవస్థ పై సినిమాలు తీస్తే అందరు సంతోషిస్తారన్నారు

## భవాని నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం.

పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



**ఎల్.బి.నగర్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చైతన్యపురి డివిజన్ పరిధిలోని భవాని నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నరు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా నూతనంగా నియామకం అయిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొస్తే పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే మూసినది ప్రక్షాళనలో భాగంగా మూసి అభివృద్ధికి మేము ఎప్పుడు అండగా ఉంటామని, అలాగే మూసి అభివృద్ధి పేరుతో పేద మరియు మధ్య తరగతి ఇండ్లు కులగొడతాము అంటే ఊరుకునేది లేదని అన్నారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కార్పొరేటర్ రంగ నర్సింహాగుప్తా, మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు జీ.లక్ష్మినారాయణ, సెక్రటరీ సంతోష్ కుమార్,అదనపు జనరల్ సెక్రటరీ గిరిధర్, కోశాధికారి అశోక్, ఉపదక్షులు తుల్జా ప్రకాష్, జీ.తులసి కృష్ణ గౌడ్, తిరుపతి స్వామి, శ్రీనివాస చారి, మల్లారెడ్డి, ఆదినారాయణ, నర్సింహారెడ్డి, శేషకుమారి, వంశీకృష్ణ, సురేష్, మురళీధర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**ఆమనగల్, డిసెంబరు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ పట్టణంలో ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమనగల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్, బాలస్వామి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి కుటుంబ సభ్యులను పరామర్శించిన కల్వ సుజాత గుప్త





హైదరాబాద్ డిసెంబర్ 16( నీలగిరి ఎక్స్ ప్రెస్ )
ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద ఈ నెల 4వ తేదీ రాత్రి పుష్ప-2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా..బాలుడు తీవ్రంగా గాయపడి హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. రేవతి మృతురాలి కుటుంబ సభ్యులను తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్తా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు . ముందుగా రేవతి చిత్రపటానికి పూలమాలలు వేశారు..... రేవతి కుటుబ సభ్యుల కు మనోధైర్యాన్ని కల్పించారు .

# ఎస్పీ పర్యవేక్షణలో గ్రూప్ 2 పరీక్షలు



నాగర్ కర్నూల్ డిసెంబర్ 16ట నీలగిరి ఎక్స్ప్రెస్
ఈ నాగర్ కర్నూల్ జిల్లా పట్టణ పరిధిలో ప్రాథమిక ఉన్నత పాఠశాల బాలురు మరియు బాలికల పాఠశాలలో రెండో రోజు కొనసాగుతున్న గ్రూప్ 2. పరీక్ష కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్ సోమవారం పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు పరీక్షా కేంద్రాల వద్ద కట్టదుట్టమైన ఏర్పాట్ల ఆయన పర్యవేక్షించడం జరిగింది పోలీస్ సిబ్బందితో మాట్లాడి పలు సూచనలను అధికారులకు ఇవ్వడం జరిగింది పరీక్షలు సజావుగా జరగాలని అధికారులకు సూచించడం జరిగింది

# ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



వెల్దండ డిసెంబర్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )
ఊ వెల్దండ మండల పరిధిలోని బి ఆర్ఎస్. పార్టీ.నాయకులు మల్లేష్ తల్లి కనకమ్మ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అదేవిధంగా వెల్దండ మండల కేంద్రంలోని రాగయి పెల్లి గ్రామంలో ఇటీవలే కొండల్ యాదవ్ తల్లి లక్ష్మమ్మ చనిపోవడం జరిగింది వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రెండు కుటుంబాలకు హార్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి వెల్దండ ఉపసర్పంచ్ నిరంజన్ వెల్దండ బి ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జంగిల్ యాదగిరి యువ నాయకులు పోలే అశోక్ లింగం వెంకటయ్య జంగయ్య శీను రాజు కొండల్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, డిసెంబరు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. పరీక్షలు మార్చి 5 నుండి మార్చి 25 వరకు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 నుండి 22 వరకు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. పరీక్షల తేదీలను విద్యార్థులు సకాలంలో తెలుసుకొని, సన్నద్ధంగా ఉండాలని ఇంటర్మీడియట్ బోర్డు సూచించింది.


TGBIE IPE MARCH 2025 T...

# శాసనమండలిలో తన గళం విప్పిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

-కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశ్నల దాడిని సంధించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
-ఆశా వర్కర్లకు ఇస్తామన్న 18 వేల రూపాయల జీతం ఎక్కడ అని ప్రశ్న
-ఆశా వర్కర్లపై దాడి చేసిన పోలీసులపై చర్యలు ఏవి?
-గురుకుల పాఠశాల వసతి గృహాల పరిస్థితి మరీ దారుణం
-వసతి గృహాల్లో ఎన్నో మరణాలు మనం చూస్తున్నాం
-ప్రభుత్వం సరైన భోజన సదుపాయం కల్పిస్తే ఇలా ఎందుకు జరుగుతుంది



హైదరాబాద్,16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
:క్రింది స్థాయి నుండి కష్టపడి పనిచేసి, కరోనా కష్టకాలంలో ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి ఎంతో మందికి సేవలు అందించిన ఆశా వర్కర్ల పై పోలీసుల దాడి హేయమని ఇప్పటివరకు ఆ పోలీసులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని శాసనమండలి సమావేశంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 18 వేల రూపాయల జీతం పెంపు హామీని నమ్మి, కాంగ్రెస్ కు ఓట్లు వేసి గెలిపించి ఒక సంవత్సరం పాటు ఆశ వర్కర్లు ఎదురు చూసి, తమ గోడు విన్నవించుకుందామని తమపై అధికారి వద్దకు వెళితే దాడి చేసిన పోలీసులను ఇప్పటివరకు ప్రభుత్వం సస్పెండ్ ఎందుకు చేయలేదంటూ ప్రశ్నించారు. ఎంతోమందికి సేవ చేసిన ఆశ వర్కర్లను గుర్తించి ఈరోజు జరగనున్న క్యాబినెట్ సమావేశంలో మీరు ఇచ్చిన మాట ప్రకారం, మాటకు కట్టుబడి వాళ్ల జీతం పెంచాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాల వసతి గృహాల పరిస్థితులపై ఆయన శాసనమండలిలో మాట్లాడుతూ గురుకుల పాఠశాల వసతి గృహాల పరిస్థితి మరీ దారుణంగా ఉందని, ఎంతమంది పిల్లలు చనిపోతున్నారని, ప్రభుత్వం వాటిని పట్టించుకున్న పాపాన పోతలేదని, సరైన భోజన సదుపాయం కల్పిస్తే పాఠశాలల్లో ఇలా ఎందుకు జరుగుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాలు సరిగ్గా లేవంటూ, విద్యా వ్యవస్థ పై ప్రభుత్వ పనితీరును సంవత్సరం కాలంగా గమనిస్తున్నామని, ఇలాగే జరిగితే గవర్నమెంట్ స్కూలు తీసివేయబడతాయని, ఇప్పటికే గవర్నమెంట్ స్కూలు తీసివేయబడుతున్నాయని ప్రభుత్వం తీసుకునే చర్యలు సభాముఖంగా తెలియజేయాలని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను భర్తీ చేయాలని, సంవత్సర కాలంగా ఎన్నో స్కూల్లో ఖాళీలు ఉన్నాయని వాటన్నింటిని గమనిస్తున్నామని, పాఠ్యాంశాల బోధనకు సంబంధించి వివిధ సబ్జెక్టులకు అసలు ఉపాధ్యాయులు ఉన్నారా లేరా అన్న విషయాన్ని ప్రభుత్వం గమనించడం లేదని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలపై మాకు ఎంతో గౌరవం ఉందంటూ, మరి వారిపై ప్రభుత్వానికి ఎంత గౌరవం ఉందో తెలియజేయాలని ఈ సందర్భంగా శాసనమండలిలో మంత్రులను ప్రశ్నించారు. ఇంకా శాసనమండలిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ షాద్ నగర్ పట్టణంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరో మహాసభలకు తాను హాజరైనట్టు ఆ మహాసభలో తాను ఉపాధ్యాయుల సమస్యలను విన్నానని, సమస్యల పరిష్కారం కాకుంటే వారికి సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు తాను పూర్తిగా మద్దతు ఇస్తానని ఈ సందర్భంగా శాసనమండలిలో తెలిపారు.

# టీజీఎస్ ఆర్టిసి ఎండి సంజ్జనార్ ఎమ్మెల్యేకు చెప్పినా బస్సు వస్తలే..







కల్వకుర్తి నుంచి మేడిపల్లి హైదరాబాద్ బస్సు పాత ఫోటో

ఆమనగల్ డిసెంబర్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )
రంగారెడ్డి జిల్లాలో పలు గ్రామాలకు బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు . తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండి సజ్జనార్. మరియు కల్వకుర్తి శాసనసభ్యుని దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం కల్వకుర్తి డిపో నుండి ఆమనగల్ మేడిపల్లి మాల్ మరియు ఆమనగల్ నుండి మేడిపల్లి హైదరాబాద్ , ఆమనగల్ నుంచి ఎక్వాయిపల్లి ముద్విని మాల్ మార్గంలో ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిపోయి (లాక్ డౌన్ ) సుమారుగా నాలుగు సంవత్సరాలు దాటింది. 20 గ్రామాల నాలుగు మండలాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా.. ఆ రూట్‌లో ఏ ఒక్క మహిళకూ ఉపయోగం లేకుండా పోయింది. 'జర మా సమస్య పట్టించుకోండి సారూ..' అని సాక్షాత్తూ కల్వకుర్తి ఎమ్మెల్యే కు ఆర్టీసీ నుండి సజ్జనర్ కు వినతి పత్రం ఇచ్చినా ఫలితం మాత్రం కానరాలేదు. మునగ ల్ మండలం ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి శెట్టిపల్లి గౌరారం... మడ్గుల్ మండలం నాగిల , కోలుకులపల్లి మరియు కడ్తాల మండలం ముద్విన్ ,చరికొండ , పల్లెచెల్క తాండ , యాచారం మండలం నక్కర్త - మేడిపల్లి, మల్కీజ్ గూడ, ప్రజలు ఈ మార్గంలో బస్సులు లేక ప్రజలు ఇబ్బంద్ను పడుతున్నారు అధికారులు ప్రజాప్రతిని స్పందించి ఈ మార్గంలో బస్సు సౌకర్యం కల్పించాలని పలేచెల్క తండ మహిళలు మరియు వివిధ గ్రామాల ప్రజలు రోజువారి కూలీలు విద్యార్థులు కోరుతున్నారు.

**బస్సు నడుపుతలేరు**

మా ఊరి నుంచి అమనగల్ మరియు మేడిపల్లి మాల్ , అమంగల్ మేడిపల్లి హైదరాబాద్ , ఆమనగల్ ముద్వేని మాల్, కడ్తల్ ఇది వరకు బస్సు నడిచేది. కరోనా తో మా తండాకు వచ్చే బస్సుల బంద్ చేయించిన్రు. బస్సు నడుపుతలేరు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తీసుకొచ్చినా.. మాకు లాభం లేకుంటైంది. తప్పనిసరి పరిస్థితుల్లో అమనగల్ మండలం అకుతోటపల్లి బ్యాంకుకు , కడ్తల్ మండల్ ఆఫీస్కు పోవుటకు , మాల్ వ్యవసాయ ఉత్పత్తులు అంతగా కూరగాయలు మార్కెట్ విక్రయాలకు , మాల్ ప్రైవేట్ వాహనాల్లో వెళ్తున్నం. డ్రైవర్లు అడిగినంత ఇచ్చుకోవాల్సి వస్తుంది. ఆర్టీసీ ఎండీ సంజ్జనర్ కు ఎమ్మెల్యే సారుకు కల్వకుర్తి డిపో మేనేజర్ కు ఇక్కడి నాయకులు వినతి పత్రం ఇచ్చినా ఫలితం లేదు.

**లక్ష్మి గిరిజన మహిళ రైతు పల్లెచల్క తాండ**



బస్ టాప్ పైన కూర్చొని వస్తున్న ప్రయాణికులు

# షాద్ నగర్ చెస్ అకాడమీకి ప్రైజ్లే, ప్రైజులు

-తెలంగాణ చెస్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా చెస్ పోటీలు
-చెస్ పోటీలలో పాల్గొన్న షాద్నగర్ చెస్ అకాడమీ క్రీడాకారులు
-గెలుపొందిన విద్యార్థులను అభినందించిన చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్

షాద్ నగర్,16 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హైదరాబాద్ లో ఎల్ బీ స్టేడియంలో జరిగిన తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ సందర్భంగా నిర్వహించిన ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ లో షాద్ నగర్ పట్టణానికి చెందిన షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ అధ్యర్యంలో పట్టణానికి చెందిన చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 07, 09, 11, 13 విభాగలో ఈశాని, సుమీత్ కుమార్, దియాంషి రెడ్డి, చార్విక్ శౌర్యా, కార్తికేయ, శ్రీహర్షిత్, సాత్విక్, నిఖిల్ వీర వెంకటేష్, ఆదిదేవ రెడ్డి, భవీన్ రాథోడ్, ప్రణీత్ తేజ, ఉష శ్విని, దివ్య శ్రీ, సాయి సుశాంత్, సాత్విక్ గౌడ్, రిత్విక్ గౌతమ్, శ్రీలిఖిత్, ధనిష్ సాయి తేజ్, శ్రీ రోహన్, వేదన, వేధిత, సుగంధన్ చందరగా క్రీడాకారులు అందరూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చి మెరిట్ సర్టిఫికెట్ లు,గోల్డ్ మెడల్స్, ట్రోఫీస్ సాధించారు. ఈ సందర్భంగా కోచ్ జగన్ మాట్లాడుతూ మెదడుకు పదును చేయాలంటే చెస్ ఆడాలని దీనితో జ్ఞాపకశక్తి పెరుగుతుందని పిల్లలు చురుకుగా తయారు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.



# పార్లమెంట్‌కు పాలస్తీనా బ్యాగ్‌తో ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మరోసారి పార్లమెంటు వద్ద అందరి దృష్టిని ఆకర్షించారు. అయితే అదే సమయంలో వివాదం కూడా చోటు చేసుకుంది. సోమవారం పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యేందుకు ఓ ప్రత్యేక బ్యాగ్‌తో ప్రియాంక అక్కడికి వచ్చారు. దానిపై 'పాలస్తీనా ' అనే రాతలు ఉండటం, ఆ ఫొటోను కాంగ్రెస్ ప్రతినిధి డాక్టర్ షామ మహమ్మద్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేయడం వివాదానికి దారితీసింది. దయ, న్యాయనిబద్ధత, మానవత్వానికి ఇది సంకేతమని, జెనీవా కన్వెన్షన్‌ను ఎవరూ ఉల్లంఘించరాదనే సందేశం ఇందులో ఉందని ఆయన అన్నారు. కాగా, ఇది ముస్లింలను బుజ్జగించే చర్యగా బీజేపీ సర్వసాధారణంగా చేసే విమర్శలే చేసింది. ప్రియాంక గాంధీ ఒక ప్రత్యేక బ్యాగ్‌తో పాలస్తీనాకు తన సంఘీభావం తెలిపినట్లు ఒక నెటిజన్ వ్యాఖ్యానించారు. తూర్పు పాకిస్థాన్‌పై మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పాకిస్థాన్ శక్తులను ఓడించిన 'విజయ దివస్' రోజు హమాస్ వంటి సంస్థలకు ప్రియాంక మద్దతు చెప్పడం మంచి అభిరుచి కాదని మరొకరు విమర్శించారు. పాక్‌పై భారత్ విజయాన్ని ప్రతిబింబించే అంశంతో ప్రియాంక వచ్చి ఉంటే బాగుండేదని ఇంకొకరు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఇందిరా గాంధీ మనుమరాలైన ప్రియాంక గతంలో కూడా గాజాపై ఇజ్రాయిల్ చర్యను వ్యతిరేకిస్తూ పాలస్తీనీయులకు సంఘీభావం ప్రకటించారు. కేరళలోని వాయనాడ్‌లో ప్రియాంక గాంధీ గెలుపును ఢిల్లీలోని పాలస్తీనా కార్యాలయ ప్రతినిధి అబెద్ ఎల్రాజెగ్ అబు జజెర్ ఇటీవల అభినందించారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై గత జులైలో ప్రియాంక విమర్శలు గుప్పిస్తూ, గాజాలో ఇజ్రాయిల్ ప్రభుత్వం నరమేధం సాగిస్తోందని తప్పుపట్టారు. యుఎస్ కాంగ్రెస్‌లో ఇజ్రాయిల్ చర్యను సమర్థించుకుంటూ నెతన్యాహు ఉపన్యసించిన వెంటనే ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. గాజాలో జరుగుతున్న ఊచకోతలకు పౌరులు, తల్లులు, తండ్రులు, వైద్యులు, నర్సులు, సహాయక వర్కర్లు, పాత్రికేయులు, టీచర్లు, రచయితలు, సీనియర్ సిటిజన్లు, వేలాది మంది అమాయక పిల్లలు ప్రతిరోజూ ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. విద్వేషం, హింసను ఇష్టపడని ఇజ్రాయిల్ పౌరులతో సహా, ప్రతి ఒక్కరికీ ఈ నరమేధాన్ని ఖండించాల్సిన నైతిక బాధ్యత ఉందని ఒక ట్వీట్‌లో ఆమె పేర్కొన్నారు. నాగరికత, నైతికతకు కట్టుబడే ప్రపంచంలో ఇజ్రాయిల్ చర్యలు ఆమోదయోగ్యం కావని అన్నారు

# సర్పంచులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు



ఆమనగల్లు, డిసెంబరు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఆమనగల్లు పట్టణంలో మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. జగన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి సర్పంచులను బిల్లు ఇవ్వకుండా వారి ఆత్మహత్యలకు కారణమైన బీఆర్ఎస్ పార్టీ, ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారి సమస్యల గురించి మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు.అప్పటి ఆర్థిక మంత్రి హరీశ్ రావు, సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై అసెంబ్లీలో మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల పాపం బీఆర్ఎస్ దేనని, బిల్లులు చెల్లించకుండా సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమైంది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను దారి మళ్లించి, సర్పంచులను ఇబ్బందులకు గురిచేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ సర్పంచ్ బలరాం, సీనియర్ నాయకులు ఖలీల్, ఖాదర్ ఖాద్రి, అబ్దుల్ ఆలీం, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ వస్పుల శ్రీకాంత్, కండె సాయి, మహ్మద్ రఫీ, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు

- రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ
- శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాష్ట్రంలో సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు ప్రొఫెసర్ ఎం.కోదండరామరెడ్డి, మిర్జా రియాజుల్ హసన్ ఎఫెండి, మిర్జా రహమత్ బేగ్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ప్రభుత్వ అంచనా ప్రకారం కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు అవసరమవుతాయని తెలిపారు. వీటితో 31 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందన్నారు. వీటి మంజూరీలో కులగణన సర్వేను ఆధారం చేసుకుంటామని స్పష్టం చేశారు. కొత్త వాటితో ప్రభుత్వంపై రూ.956 కోట్ల అదనపు భారం పడుతుందన్నారు. రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల్లో పేర్ల నమోదుకు 18 లక్షల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరీలో పరిగణనలోకి సక్సేనా కమిటీ సిఫారసులు, ప్రజా ప్రతినిధుల సూచనలు తీసుకున్నామన్నారు. ఖాళీగా ఉన్న చౌకధరల దుకాణాల డీలర్ల భర్తీకి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీ, తండాల గ్రామ పంచాయతీలలో కొత్త చౌకధరల దుకాణాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దొడ్డు బియ్యం దారి తప్పుతున్న మాట వాస్తవమేనని అంగీకరించారు. అందుకే సంక్రాంతి తర్వాత తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు గాను మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేండ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు, ఆ సంఘం అందరి సూచనలు స్వీకరించి క్యాబినెట్ ఆమోదం కోసం సిఫారసులు పంపించిందని వివరించారు. నిత్యావసర వస్తువులను పంపిణీ చేసే ఆలోచన లేదనీ, అలాంటిది ఏదైనా ఉంటే క్యాబినెట్‌లో చర్చించి సమిష్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో 91,68,231 రేషన్ కార్డులు, 3.38 కోట్ల లబ్దిదారులనీ, తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు తరలివెళ్లిన వారి 2,46,324 కార్డులు రద్దయ్యాయని చెప్పారు. తెలంగాణలో 2.7 కోట్ల మంది లబ్దిదారులు, 89,21,907 తెల్లరేషన్ కార్డులున్నాయని వివరించారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రం సిరీస్‌కు కొత్త ఆహారభద్రత కార్డులు అనుసంధానం చేశామన్నారు. అదనంగా 2016 నుండి 2023 వరకు కొత్తగా 20, 69,000 మంది లబ్దిదారులకు 6,47,479 ఆహార భద్రతా కార్డులు మంజూరు చేశారన్నారు. అదే కాలంలో 19 లక్షల మంది లబ్దిదారులను అనర్హులుగా గుర్తించి 5,98,000 ఆహార భద్రత కార్డులు తొలగించారన్నారు. అంటే గడిచిన పదేండ్లలో 86 వేల మంది లబ్దిదారులకు తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేసినా జారీ చేసింది 49 వేలు మాత్రమేనని స్పష్టం చేశారు. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలో 89.95 లక్షల తెల్ల రేషన్ కార్డులతో 2.81 కోట్ల మంది లబ్దిదారులున్నారని చెప్పారు. జాతీయ ఆహార భద్రత కింద కేంద్ర ప్రభుత్వం 54 లక్షల కార్డులు అందించగా కోటి 91 లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 35 లక్షల ఆహార భద్రతా కార్డులతో 89 లక్షల మంది ప్రయోజనం పొందుతున్నారని ఆయన సభకు వివరించారు.

# ప్రజావాణికి (67) ఫిర్యాదులు



రంగారెడ్డి, డిసెంబరు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. సత్వర పరిష్కారం: కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖ ఫిర్యాదులు: రెవెన్యూ శాఖ నుండి 52, ఇతర శాఖలకు 15, మొత్తం 67 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సూచించారు. నూతన డైట్ అమలు: డైట్ పథకాన్ని సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



శంషాబాద్, డిసెంబరు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని శ్రీ చైతన్య పాఠశాల నందు నిర్వహిస్తున్న గ్రూప్- II పరీక్షా కేంద్రాన్ని పరీక్షల నిర్వహణలో భాగంగా రెండవ రోజు సోమవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సందర్శించారు.అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోని మౌలిక సదుపాయాలతో పాటు వైద్య సదుపాయాలను పరిశీలించారు.పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించి, నిబంధనలు పాటిస్తున్నారో లేదో గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.


# నుచ్చుగుట్ట తండా లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే



ఆమనగల్, డిసెంబరు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు నుచ్చుగుట్ట తండా లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే నిర్వహించబడింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఈ సర్వే జరుపబడింది. మున్సిపల్ కమిషనర్ వసంత మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాంపాల్, వైస్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కృష్ణ నాయక్, ఆఫీసర్ శంకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్ష్మి, చందు నాయక్, రఘు నాయక్, రజిత భాస్కర్, కుమార్, కిషన్, శాంతి, చిన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2పరీక్షకు హాజరైన నిండు గర్భిణీ రేవతి

నాగర్ కర్నూల్ డిసెంబర్ 16ట (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఊ నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ప్రాథమిక బాలుర మరియు బాలికల పాఠశాల కేంద్రంలో గ్రూప్ 2 పరీక్షలు యధావిధిగా నడుస్తున్న సమయంలో బల్మూర్ మండలానికి చెందిన గ్రూప్ 2 అభ్యర్థి పురిటినొప్పులతో బాధపడుతూ గ్రూప్ 2 పరీక్షలు కొనసాగించడం అందర్నీ ఆశ్చర్యాలకు గురిచేసింది గ్రూప్ 2 పరీక్షలు హాజరైన బల్మూర్ మండల పరిధిలోని.బాణాల గ్రామానికి.చెందినరేవతిట25ఊ గ్రూప్ 2 అభ్యర్థి నిండు గర్భిణి పరీక్షలు రాయడం పట్ల నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాద వత్ సంతోష్ స్పందించడం జరిగింది అధికారులకు నిండు గర్భిణపట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది నిండు గర్భిణీ పట్ల అధికారులు అంబులెన్స్ ఏర్పాటు చేసి అధికారులు మానవత్వాన్ని చాటుకున్నారు గ్రూప్ 2 అభ్యర్థి రేవతి పరీక్షలు రాసినంత రేపు ఉత్కంఠతో ఎదురు చూడడం జరిగింది





# సల్మాన్ ఖాన్ సికిందర్ టీజర్ టైం ఫిక్స్.. డబుల్ ట్రీట్‌కు రెడీనా..?


బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం 'సికందర్' కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుండగా.. విడుదల తేదీని ప్రకటించాల్సి ఉంది. కాగా అప్‌డేట్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం అదిరిపోయే వార్త బయటకు వచ్చింది.సికిందర్ టీజర్ టైం రానే వచ్చింది. సల్మాన్‌ఖాన్ బర్త్ డే సందర్భంగా డిసెంబర్ 27న సికిందర్ టీజర్ విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇంకేంటి మరి సల్లూభాయ్ అభిమానులు డబుల్ సెలబ్రేషన్స్‌కు రెడీగా ఉండండి. ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటిస్తోంది ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. పాపులర్ యాక్టర్ సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో మురుగదాస్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఓ వైపు ఎమోషన్స్‌ను హైలెట్ చేస్తూనే.. మరోవైపు అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించే హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్ ఉండబోతున్నాయట.

# కిరాటగా మోహన్ లాల్..

## 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్

ఒకవైపు ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప . దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా మళయాలం స్టార్ నటుడు మోహన్ లాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో లాలెట్టన్ (మోహన్ లాల్) కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది.



# సీమ బ్యాక్‌డ్రాప్ లవ్‌స్టోరీతో అఖిల్ అక్కినేని కొత్త సినిమా..

కెరీర్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న యాక్టర్లలో ఒకరు అక్కినేని అఖిల్ . గతేడాది సురేందర్ రెడ్డి దర్శకత్వంలో నటించిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఇప్పటివరకు నటించిన బ్యాక్ టు బ్యాక్ సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయకపోవడంతో.. అఖిల్ నెక్స్ ఏ సినిమా ప్రకటిస్తాడా.. ? అని ఎదురుచూస్తున్న వారి కోసం కొత్త అప్‌డేట్ తెరపైకి వచ్చింది.అఖిల్ కొత్త ప్రాజెక్ట్ రాయలసీమ బ్యాక్ డ్రాప్‌లో సాగే ప్రేమ కథని తెలుస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ లాంచ్ కూడా పూర్తయినట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రానికి ఎస్ థమన్ సంగీతం అందించనున్నాడు. అంతేకాదు ఈ మూవీలో డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల అఖిల్‌కు జోడీగా కనిపించబోతుందని.. హొంబ్యానర్లపై నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా తెరకెక్కించనున్నారని ఇన్ సైడ్ టాక్ మురళీ కిశోర్ అబ్బూరు వినరో భాగ్యము విష్ణు కథ చిత్రాన్ని తెరకెక్కించాడు. మరి ఈ డైరెక్టర్ అఖిల్‌కు మంచి బ్రేక్ ఇస్తాడా..? అన్నది తెలియాల్సి ఉంది. అఖిల్ నిశ్చితార్థం జైనబ్ రవ్జీ తో నవంబర్ 26న ఘనంగా జరిగింది. వీరి వెడ్డింగ్ వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.



# సినిమా షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం.!

కథానాయకుడు ప్రభాస్ త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా.. ఆయన గాయపడినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయాన్ని ప్రభాస్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడుఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.1100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాను వచ్చే ఏడాది జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. జనవరి 3న జపాన్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా జపాన్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొనాల్సి ఉంది ప్రభాస్. అయితే తాను ఈ వేడుకకు రాలేకపోతున్నానని ప్రభాస్ వెల్లడించారు. మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు, అభిమానాలకు ధన్యవాదాలు. జపాన్‌లోని అభిమానులని కలవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. కానీ మూవీ షూటింగ్‌లో నా కాలుకు గాయమైంది. దీంతో ఈ జపాన్‌కు రాలేకపోతున్న.. ఈ విషయంలో నన్ను క్షమించండి అంటూ ప్రభాస్ రాసుకోచ్చాడు



# ఎంటర్‌టైనింగ్ బ్లాస్ట్.. లైలాగా విశ్వక్‌సేన్ థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

టాలీవుడ్ యాక్టర్ విశ్వక్‌సేన్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి VS 12. లైలా టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రానికి రామ్ నారాయణ్ (డెబ్యూ) దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ సినిమాలో విశ్వక్‌సేన్ లేడీ గెటప్‌లో కనిపించబోతుండగా.. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తుంది.తాజాగా సినిమా విడుదల తేదీని ప్రకటిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. స్టైలిష్ గాగుల్స్‌లో డ్యుయల్ ప్యాంట్‌తో ట్రెండీగా కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. ఈ చిత్రాన్ని వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. లైలా తొలి గులాబి న్యూఇయర్ 2025కు రాబోతుంది. ఈ వాలెంటైన్స్ డేకు ఎంటర్‌టైనింగ్ బ్లాస్ట్ ఉండబోతుందంటున్నారు. ఈ చిత్రంలో ఆకాంక్ష శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.